# గుంటూరు -డోన్ ఎక్స్ ప్రెస్ రైళ్లు పునరుద్ధరణ

**గిద్దలూరు పెన్ పవర్ జులై 18**

గుంటూరు డివిజసన్ లో డోన్ - గుంటూరు ఎక్స్ ప్రెస్ రైళ్లను పునరుద్ధరిస్తున్నట్లు గుంటూరు రైల్వేశాఖ అధికారులు ప్రకటించారు. ఈ రైళ్లను తిరిగి నడుపుతున్నఅందున మార్కాపుర్ కంభం గిద్దలూరు ప్రాంతాల్లో ని ప్రయాణికుల కు ఎంతో మేలు చేకూరనుంది గుంటూరు -గుంతకల్లు మార్గంలో డబ్లింగ్ పనులు జరుగుతుండటం తో ఈ రైళ్లను ఆపివేశారు తిరిగి ఈనెల 22నుండి నడుపనున్నారు. జులై 21 నుండి రైలు నం. 17227 గుంటూరు-డోన్ ఎక్స్ ప్రెస్, 22-జూలై-2024 నుండి: రైలు నం. 17228 డోన్-గుంటూరు ఎక్స్ ప్రెస్ లు పట్టాలు ఎక్కనున్నాయి.



పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । నెల్లూరు




# డాక్టర్లు ఉండరు.. వైద్యం అందదు..

**స్థానికంగా ఉండని వైద్య సిబ్బంది**
**ఆర్ఎంపీ డాక్టర్లును ఆశ్రయిస్తున్న రోగులు**
**పుల్లల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై అసహనం వ్యక్తం చేస్తున్న రోగులు**

**పెన్ పవర్ పుల్లల చెరువు జూలై 18**

వైద్యో నారాయణ హరి అన్నారు. మానవునికి ఆరోగ్యం బాగుంటే అన్నీ ఉన్నట్లే. ప్రతిదీ కూడా ఆరోగ్యంతో ముడిపడి ఉంటుందంటారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట వేసింది. వైద్య ఆరోగ్య కేంద్రాల్లో ఎక్కడ కూడా అసౌకర్యాలు లేకుండా సిబ్బంది కొరత లేకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ రోగులకు మాత్రమే పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదు. వైద్యో నారాయణ హరి అనేది మాటలకే పరిమితం తప్ప పుల్లల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అలాంటి ఊసే కనపడటం. వివరాల్లోకి వెళితే స్థానిక పుల్లల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది పనితీరు పై రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైనా వైద్యం కోసం ఆస్పత్రులకు వచ్చినప్పుడు సిబ్బంది ప్రవర్తన పరివాహకం మీద విస్తుపోతున్నారు. ఇక్కడ వైద్యం అనేది సకాలంలో అందకపోవడం వల్ల ఎక్కువగా స్థానికంగా నిత్యం అందుబాటులో ఉండే ఆర్ఎంపీ డాక్టర్లును ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం, మందులు, వైద్యపరీక్షలు అన్ని ఉచితం. అయినప్పటికీ అక్కడ వైద్య సదుపాయాలు సరిగ్గా ఉండటం లేదని వచ్చిన రోగులు , డబ్బులు వెచ్చించి ఆర్ఎంపీ డాక్టర్లతో వైద్యం చేయించుకుంటున్నారు. ఇక్కడ పని చేసే సిబ్బంది సకాలంలో వైద్య సేవలు అందించకపోవడమే ఇందుకు నిదర్శనం. సిబ్బంది స్థానికంగా ఉండకపోవడం వల్ల సాయంత్రం అయ్యే సరికి బస్సులు ఉండవని ఇంటి ప్రయానానికి వెతుకులాట మొదలవుతుంది. ముందుగా ఇంటికి వెళ్ళాలనే తాపత్రయంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందనంగా డ్యూటీకి రావాల్సిన సిబ్బంది రాకముందే ఇంటికి పయనం

తరువాయి 4లో..

## గిద్దలూరు లో ఫుడ్ సేఫ్టీ అధికారుల

# విస్తృత తనిఖీలు

**పలు చోట్ల సాంపిల్స్ సేకరణ**
**హోటల్ యజమానులకు నోటీసులు**





**గిద్దలూరు పెన్ పవర్ జులై 18**

గిద్దలూరు పట్టణంలో గురువారం నాడు ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు వాటర్ ప్లాంట్, దుకాణాలలో తనిఖీలు నిర్వహించి సాంపిల్స్ సేకరణ చేశారు హోటల్ కు నోటీసు లు అందజేశారు పట్టణం లోని నగర పంచాయతీ సమీపంలో గల కిరణ్ ఏజెన్సిస్ లో తనిఖీలు నిర్వహించి 31(1) నోటీసు ను జారీ చేశారు. హెచ్ టూ ఓ ఆక్వా ప్రైమ్ ప్యాకెడ్ డ్రింకింగ్ వాటర్ సాంపిల్స్ ను సేకరించారు. అట్లే కొప్పు వారి వీధిలో గల శ్రీ గురు రాఘవేంద్ర జనరల్ స్టోర్స్ లో గల ఈనాడు పసుపు పౌడర్ తయారీ కేంద్రంలో తనిఖీ ని నిర్వహించి ఈనాడు పసుపు సాంపిల్స్ ను పరీక్షల నిమిత్తం తీసుకువెళ్లారు. కాకుండా గిద్దలూరు ఒంగోలు రోడ్డు లో ని పుల్లయ్య హోటల్ లో విస్తృత తనిఖీలు నిర్వహించి 31(1) నోటీస్ 32 నోటీసు ను యూ/స్ ఎఫ్ ఎస్ ఎస్ 2006 యాక్ట్ ప్రకారం నోటీసు లు జారీ చేసి సంజాయిషీ ని కోరారు. గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తనిఖీల ను నిర్వహించారు.



తరువాయి 4లో..

## జగనన్న కాలని అవినీతిపై

# విచారణ జరిపిస్తాం

**జనియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు**




**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం**
**పెన్ పవర్ జులై 18**

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలాలలోని జగనన్న కాలనిలలో జరిగిన భూ ఆక్రమణలు, అవినీతిపై విచారణ జరిపిస్తామని,నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. గురువారం పార్టి కార్యలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఇసుక దొపిడి అడ్డుఅదుపు లేకుండా పాల్పడిన ,వైసీపీ నాయకులను, కాంట్రాక్టర్లను వదిలిపెట్టే సమస్యే లేదని,గతంలొ ప్రభుత్వ అండతొ పేదల ఇసుకను దోచుకుని కోట్లరు పాయల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో జగనన్న కాలనీల పేరిట భూముల యజమానులు, కాంట్రాక్టర్లకు తప్ప ప్రజలకు న్యాయం జరిగిందేమి లేదని, వైసీపీ నాయకులు వారి జేబులు నింపుకున్నారని, లబ్ధిదారులకు కాకుండా ,వైకాపా కార్యకర్తలకు మంత్రి అనుయాయులకు స్థలాలను అప్పనంగా దోచిపెట్టారని అన్నారు. యర్రగొండపాలెం

తరువాయి 4లో..

## దివ్యాంగులకు సేవ చేస్తే భగవంతుడుకి చేసినట్లే

# దివ్యాంగుల సంక్షేమానికి అండగా ప్రభుత్వం



**దివ్యాంగుల పట్ల ప్రేమతో వ్యవహరించాలి**
**దివ్యాంగుల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి**
**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**కందుకూరు పెన్ పవర్, జూలై 18**

దివ్యాంగులకు సేవ చేస్తే భగవంతుడికి చేసినట్లేనని, దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు పింఛన్ రెట్టింపు చేసిన ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సక్షమ్ (సమదృష్టి, సమతా వికాసం మరియు అనుసంధాన మండలి) ఆధ్వర్యంలో కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో దివ్యాంగులకు వివిధ రకాల పరికరాలు

తరువాయి 4లో..

# యధేచ్ఛగా 1బిలో టాంపరింగ్

**అమాంతం భూమిని కొట్టేశారు -వైకాపా నేతల కనుసన్నల్లో నే టాంపరింగ్**



**పెన్ పవర్ గిద్దలూరు జూలై 18**

గిద్దలూరు మండలం ఉయ్యాలవాడ రెవెన్యూ గ్రామం లో గత వై ఎస్ ఆర్ సి పి పాలన లో జరిగిన వన్ బి టాంపరింగ్ ఉద్దంతం వెలుగు చూసింది. ఆ నాడు పార్టీ నేతల అండ దండ ల తో లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టారు. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ ఐయ్యింది. ఈ భాగోతం అంతా మూడేళ్ళ క్రితం చోటు చేసుకోగా గ్రామస్థులు అప్పటి తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆధార ల తో సహా అప్పటి ఆర్డీవో కు నివేదిక అంద చేశారు. నియోజకవర్గంలోని

తరువాయి 4లో..

# హెల్మెట్ మీ ప్రాణాలకు రక్షణ

**హెల్మెట్ ధరించి సురక్షితముగా వారి గమ్యాలకు చేరుకోవాలి**
**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి**
**మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ.ఓంకార్**
**అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ**

**గిద్దలూరు పెన్ పవర్ జులై 18**

హై కోర్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ' ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి ఆదేశముల మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికారసంస్థ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులు ' వెనక కూర్చున్న వారికి హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణ రక్షణ


తరువాయి 4లో..



మూడవ పేజీ తరువాయి


# డాక్టర్లు ఉండరు.. వైద్యం అందదు..





అవుతున్నారు.ఇందుకు నిదర్శనమే బుధవారము ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేరుకే ఇద్దరు వైద్యాధికారులు.రోగులు వచ్చే సమయానికి ఆరోగ్య కేంద్రంలో ఒక్కరు కూడా అందుబాటులో లేరు..మధ్యాహ్నం 12గంట దాటిన డాక్టర్ లు అందుబాటులో లేకపోవటంతో వచ్చిన రోగులు చేసేది ఏమీ లేక నర్సులు ఇచ్చిన మందులతో వెనుదిరిగారు.పొరపాటున పురిటి నొప్పులతో హాస్పటల్ కి వచ్చిన గర్భిణి స్త్రీలు వైద్యుల కోసం ఎదురు చూసి చూసి చేసేదేమీలేక 108 సహాయంతో యర్రగొండపాలెం హాస్పిటల్ వెళ్ళాల్సివస్తుందని ప్రజలు వాపోతున్నారు.ఆ సమయంలో ఏదైనా జరగరానిది జరిగితే ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే చాల సందర్భాల్లో ఇలా జరిగిందని వారు వాపోయారు. పేరుకే ఆరోగ్య కేంద్రం తప్ప ఇక్కడ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించడం లేదని, ఇక్కడ సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో ప్రజల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. సంబంధిత అధికారులు స్పందించి వైద్య ఆరోగ్య సిబ్బంది స్థానికంగా ఉండి ఆరోగ్యకేంద్రానికి వచ్చే ప్రజలకు సేవలు అందించే విధంగా సంబంధిత స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# యథేచ్ఛగా 1బిలో టాంపరింగ్



ఓ కీలక వైఎస్సార్ సి పి నేత ఈ వ్యవహారాన్ని ఏ మాత్రం బయటకు పొక్కకుండా చేశారు. మూడేళ్ళ క్రితం ఉయ్యాలవాడ లో పని చేసిన ఓ గ్రామ స్థాయి ఉద్యోగి ఒక యువకుడు తో కలిసి అసైన్మెంట్ భూములు తక్కువ ధర కు అంద చేసి భారీ గా సొమ్ము దండుకున్నట్లు ఆరోపణలు గుప్పుమన్నాయి. తహశీల్దార్ కార్యాలయంలో అతి భద్రం గా ఉండాల్సిన వన్ బి దస్త్రాన్ని తన వద్దే ఉంచుకొని ఈ భాగోతం నడిపారు. గతంలో ఆ రెవెన్యూ గ్రామంలో అసైన్మెంట్ భూములు పొందిన లబ్ధిదారులు అధిక శాతం గ్రామీణ నిరక్షరాస్యులు గా ఉన్న వారిని గుర్తించారు. పలువురు వద్ద లక్షల్లో దండుకొని వన్ బి రిజిస్టర్ లో అసైన్మెంట్ పొలాల లబ్ధిదారుల ఖాతాలను కొట్టి వేసి ఆ స్థానంలో ముడుపులు అందించిన వారి పేర్లు రెడ్డిన్క్ తో రాసి వారి ఫోటో ల ను సైతం అతికించేశారు. కొందరికి పాత తహశీల్దార్ ల పేరు తో నకిలీ అసైన్మెంట్ పట్టాలు పాస్ పుస్తకాలు అంద చేసినట్లు తెలుస్తోంది. గతంలో పని చేసిన ఓ గ్రామ స్థాయి ఉద్యోగి వద్ద సహాయ కుడి గా పని చేసిన యువకుడు ఓ ఆర్ ఎం పి భార్య ను ఇలా లబ్ధిదారులు గా చేర్చారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వన్ బి రిజిస్టర్ ను స్వాధీనం చేసుకొని అవినీతి అక్రమాల ను గుర్తించి సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# సరసమైనా ధరలకే బియ్యం, కందిపప్పు



**పొన్నలూరు , జూలై 18,పెన్ పవర్**



మండల ప్రజలకు సరసమైన ధరలకే బియ్యం కంది పప్పు అందరికి అందుబాటులో ఉండేలా, ఏర్పాటు చేసిన నిత్యావసర వస్తువుల కేంద్రంలో, తక్కువ ధరకే బియ్యం, కంది పప్పు విక్రయాలు చేపట్టినట్లు, ఈ కౌంటర్లను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుమాలు సాంబశివరావు కోరారు.స్థానిక పంచాయితీ కార్యాలయం ఆవరణలో దుకాణం సముదాయం ను పారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి య్యం కిలో రూ.49, ముడి బి య్యం కిలో రూ. 48, దేశి వాలి కందిపప్పు కిలో రూ.160, చొ ప్పున విక్రయిస్తున్నట్లు తెలిపా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు, రైస్ దాల్ మి ల్లర్ అసోసియేషన్ను, లాభాల్లో కొంత తగ్గించుకుని, తక్కువ ధరకు బియ్యం, కందిపప్పు ఇవ్వటం అభినందనీయమ న్నారు. ఎవరైనా సరే ఆధార్ కార్డు చూపించి, బియ్యం, కం దిపప్పు కొనుగోలు చేయవచ్చ న్నారు. ఎక్కడైనా అక్రమ నిలు వలు ఉన్నా, కృత్రిమ కొరత సృ ష్టించినా, ఉక్కు పాదం మోపు తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి కల్పన, తహసీల్దార్ సుధాకర్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మండవ ప్రసాద్, వీ ఆర్ %ళి% ఉదయ్ భాస్కర్, ఆర్ ఐ రాజు,మండవ మురళి, మొతుకూరి కృష్ణయ్య గోరంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులు భూ యజమానులు తో పాటు ప్రభుత్వం ప్రభుత్వం ద్వారా వచ్చు అన్ని రకాల పథకాలకి అర్హులు

**గిద్దలూరు పెన్ పవర్ జూలై 18**

గిద్దలూరు మండలంలోని కొత్తకోట, ముండ్లపాడు -1,ముండ్లపాడు-2, కొమ్మునూరు రైతు సేవా కేంద్రాల్లో "పంట సాగు హక్కు పత్రం సి సి ఆర్ సి పై గురువారం గ్రామ సభ నిర్వహించి పలు సలహాలు సూచనలు తెలియజేశారు. గిద్దలూరుసహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ తెలియజేశారు భూ యజమానులకు ఏ విధంగా ప్రభుత్వం నుంచి పథకాలు అమలు అవుతున్నాయో అదే విధంగా కౌలు రైతులకు అన్ని పథకాలు అమలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పంట సాగు హక్కు పత్రాలు ఇస్తున్నామని తెలియజేశారు. ఈ పంట హక్కు పత్రము కాలపరిమితి 11 నెలలు మాత్రమేనని. దీనివలన భూ యజమానులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పంట మీద మాత్రమే హక్కు ఉండే విధంగా రూపొందించడం జరిగిందన్నారు, భూమి మీద ఎటువంటి హక్కు ఉండదని,భూ యజమానులు కౌలు కి ఇవ్వడం లో ఎటువంటి అనుమానలు చెందవలసిన అవసరం లేదన్నారు.మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కౌలు కార్డులు తీసుకున్న



రైతులు భూ యజమానులు తో పాటు ప్రభుత్వం ద్వారా వచ్చు అన్ని రకాల పథకాలకి అర్హులని. ముఖ్యంగా పంట నమోదు, పంటల భీమా, పంట నష్ట పరిహారం, కౌలు రుణాలు, ధాన్యం అమ్మకాలు, విత్తనాలు కొనుగోలు మొదలైనవి అన్ని పొందవచ్చునన్నారు.కౌలు కి పొలాలు చేసుకొనే రైతులు భూ యజమాని ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్, కౌలు



అగ్రిమెంట్, కౌలు దారు ఆధార్ కార్డు, ఫోటో, ఫోన్ నెంబర్ తీసుకొనిగ్రామ రెవిన్యూ అధికారి లేదా గ్రామ వ్యవసాయ సిబ్బందిని కలిసి కౌలు కార్డు పొందవచ్చున్నారు ఈ సందర్భంగా కొందరు రైతులకు కౌలు కార్డులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో పోలయ్య, శంకర్,రమణ, గ్రామ వ్యవసాయ,ఉద్యాన సహాయకులు మస్తాన్, రవి, సుష్మిత, కిరణ్మయి కౌలు రైతులు పాల్గొన్నారు.

# హెల్మెట్ మీ ప్రాణాలకు రక్షణ

కలిగించుకునే అవగాహన కొరకై గురువారం గిద్దలూరు కోర్టుల ప్రాంగణం నుండి గాంధీ బొమ్మ సెంటర్ 'పెద్ద కూరగాయల మార్కెట్ నుండి కుమ్మరంకట్ట సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ.ఓంకార్ ప్రసంగిస్తూ ద్విచక్ర వాహనం నడిపేవారు వారి వెనుక కూర్చున్న వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రయాణంలో రక్షణ పొందుతారని పేర్కొన్నారు .గిద్దలూరు పట్టణమునందు హైవే ఉండటం వలన ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని ద్విచక్ర వాహన దారులు వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించి సురక్షితముగా వారి గమ్యాలకు చేరుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. (హెల్మెట్ ధరించండి ం ప్రాణాలను కాపాడుకోండి ) అనే నినాదంతో ఈ ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గిద్దలూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ, గిద్దలూరు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ తోట .శ్రీనివాసులు, గిద్దలూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి.న్. శేషశయనారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె ఉస్మాన్ షరీఫ్ ,సెక్రటరీ ఉదయగిరి మల్లికార్జున రావు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, గిద్దలూరు సీఐ సోమయ్య ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూదన్ రావు, పోలీస్ అధికారులు ' స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జగనన్న కాలని అవినీతిపై విచారణ జరిపిస్తాం

నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను దోచుకున్న వైసీపీ నాయకులకు, జిల్లా అధికార యంత్రాంగం విచారణ చేపట్టి కఠిణ చర్యలు తీసుకునేలా కోరామని తెలిపారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉచిత ఇసుకను ఇస్తుంటే వైసీపీ ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయడం జరుగుతుందని, వైసీపీ పాలకులు ఏ విధంగా అక్రమాలు, దందాలు చేశారో, ఏంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాల ద్వారా బయటపెడుతున్నామని తెలిపారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల ఆస్తి కాజేసేందుకు ప్రయత్నించారని, వీటిపై విచారణ చేపట్టామని 13,800 ఎకరాల భూములను వైసీపీ నేతలకు ధారాదత్తం చేశారని, తక్కువ ధరకు 40 వేల ఎకరాలు దుయ్యుపట్టారు. సమావేశంలో మండల టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాలతో ఘనంగా ముగిసిన మొహరం వేడుకలు

**గురువారం జరిగిన షహదత్ వేడుకలకు**
**హాజరైన భక్తజన సందోహం**
**భక్తులతో నుండి కళకళలాడిన**
**పీర్ల సావిడిల ప్రాంగణాలు.**
**కొద్దిసేపు వర్షం కురిసి నా, కార్యక్రమ ప్రారంభానికి**
**ముందు నిలిచిపోయిన వర్షం.**
**హర్షం వ్యక్తం చేసిన భక్తజన సందోహం**
**నిప్పు కణాలపై నడిచి భక్తిని చాటుకున్న యువ భక్తులు**

**కొమరోలు పెన్ పవర్ జూలై 18**

కొమరోలు మండలంలో మొహరం పండుగ వేడుకలు గురువారం సాయంత్రం జరిగిన షహజత్ (పీర్లను స్నానానికి తరలించే) కార్యక్రమంతో ఆనందోత్సవాలతో ఘనంగా ముగిశాయి. గత వారం రోజులుగా పీర్ల చావిడలలో పేర్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం చిన్న సరిగేసు ,మంగళవారం పగలు సరిగేసు, బుధవారం పెద్ద సరిగేసు నిర్వహించగా, గురువారం ముగింపు కార్యక్రమమైన షహదత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా గురువారం సాయంత్రం ఐదు గంటల నుంచి భక్తులు పీర్లచాడుల ప్రాంగణాలకు చేరుకున్నారు. దీనితో పీర్చావిడి ప్రాంగణాలు భక్తులతో నిండి కలకలలాడాయి. గురువారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి వర్షం ప్రారంభం కావడంతో భక్తులు ముజావర్లు ఆందోళనకు గురయ్యారు. వర్షం ఇలాగే కొనసాగితే మొహరం ముగింపు వేడుకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆందోళన చెందారు. ఐదు గంటల సమయానికి వర్షం పూర్తిగా నిలిచిపోయి ప్రశాంత వాతావరణం ఏర్పడింది .దీనితో వేడుకలు ప్రారంభమై ఘనంగా జరిగాయి. కొందరు యువకులు పీర్లను ఎత్తుకొని అగ్నిగుండంలోని నిప్పు కణాలపై పరిగెత్తగా, మరికొందరు యువకులు పీర్లను ఎత్తుకోకుండానే నిప్పు కణాలపై పరిగెత్తారు. కొమరోలు లోని పెద్ద పీర్ల చావిడి, చిన్న పీర్ల చావిడిల ప్రాంగణాలు గురువారం భక్తజన సందోహంతో కళకళ లాడాయి. రెండు పీర్ల చాడీలు చెందిన పీర్లను పట్టణంలో ఊరేగింపు నిర్వహించి స్నానానికి తరలించారు. అక్కడి నుండి అల్విదా గీతాలాపనతో పీర్లను భద్రపరిచిన పెట్టెలను పీర్ల చావిడీలకు చేర్పించి ఫాతిహార



నిర్వహించారు. దీనితో మొహరం వేడుకలు ముగిశాయి .ఇక మూడవరోజు జియారత్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.











# దివ్యాంగులకు సేవ చేస్తే భగవంతుడుకి చేసినట్లే

# దివ్యాంగుల సంక్షేమానికి అండగా ప్రభుత్వం

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పంపిణీ చేశారు. 8 మందికి - ఒక్కొక్కరికి 40 వేలు విలువచేసే బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లు,ఐదుగురికి 10 వేలు విలువచేసే వీల్ చైర్లు,ఆరుగురికి వినికిడి యంత్రాలు,ఇంకా చంకకర్రలు, హెల్మెట్లు శాసనసభ్యులు నాగేశ్వరరావు పంపిణీ చేశారు.దివ్యాంగులపట్ల ప్రతి ఒక్కరూ ప్రేమతో వ్యవహరించాలి. చేతనైనంత సాయం చేయాలి. సంపాదనలో కొంత భాగాన్ని దివ్యాంగుల కోసం కేటాయించాలని నాగేశ్వరరావు అందరికీ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వపరంగా దివ్యాంగులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తాం. సక్షమ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను అని ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. నూతన ప్రభుత్వంలో దివ్యాంగుల పింఛన్ మొత్తాన్ని 3 నుంచి 6 వేలకు, శాశ్వత దివ్యాంగుల పింఛన్ 5 నుంచి 15 వేలకు పెంచినందుకు దివ్యాంగుల తరఫున ఎమ్మెల్యే నాగేశ్వరరావు కి దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు.

సక్షమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెన్నా రామాంజనేయులు, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, హరిణి వైద్యశాల నిర్వాహకులు, ఆర్ఎస్ఎస్ ఖండ సంఘచాలక్ డాక్టర్ తన్నీరు మల్లికార్జున, స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు మాదాల లక్ష్మీ నరసింహం, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్ వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, ముచ్చు శ్రీను, ముచ్చు వేణు, పులి నాగరాజు, నరేంద్ర, అత్తంటి శివకృష్ణ, కళ్యాణ్, ఉన్నం కొండలరావు, రవిచంద్ర, చీదెళ్ళ పిచ్చయ్య, అల్లూరయ్య, చక్క వెంకట కేశవ, తదితరులు పాల్గొన్నారు.

















# పొదిలిలో కుష్టు నివారణ సర్వే కార్యక్రమం



పొదిలి, పెన్ పవర్ జూలై 18

పొదిలిలో గురువారం నాడు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుష్టు నివారణ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు పొదిలి ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు పొదిలి పట్టణంలోని ఒకటవ సచివాలయం పరిధిలోగల తూర్పు పాలెం లో ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర, వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు అలాగే కుష్టు వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాల గురించి వివరించారు కుష్టు నివారణ సర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల రెండో తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్యులు శరత్ చంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ చంద్ర తో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో నాలుగవ రోజుకు చేరుకున్న ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు



పొదిలి, పెన్ పవర్ జూలై 18

పొదిలి ఆర్టీసీ డిపోలో యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక కక్ష సాధింపు చర్యలకు నిరసనగా ఎంప్లాయిస్ యూనియన్ చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమం గురువారం నాటికి నాలుగ వ రోజుకు చేరుకుంది 4వ రోజు డిపోకు చెందిన ఎస్కే చాంద్ భాష, ఎం చిన్నయ్య అనే ఇరువురు కార్మికులు నిరాహార దీక్షలో కూర్చున్నారు ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్.కె ఖాదర్ భాష, షేక్ జిలాని, ఓబులేసు, వెంకట్రావు, కొండయ్య తదితరులు మాట్లాడుతూ ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం కార్మికుల సమస్యల్ని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అలాగే డ్రైవర్లపై పక్షపాత వైఖరి అవలంబిస్తున్న డిస్పాచ్ మెకానిక్ కృష్ణ పై చర్యలు తీసుకోవాలని, అతన్ని వెంటనే బదిలీ చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు అలాగే తనకు అనుకూలమైన కార్మికులకు అక్రమంగా మాస్టర్లు ఇస్తూ, సమస్త కు ఆర్థికంగా నష్టపరుస్తున్న ట్రాఫిక్ విభాగపు సూపరిండెంట్ ను బదిలీ చేయాలని, డిపో అధికారులు కార్మికులపై కక్ష సాధింపు చర్యలను విడనాడాలని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు.

# మొక్కలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసిన పరిటాల సురేష్

### ముఖ్యఅతిథిగా పాల్గొన కడియాల లలిత్ సాగర్



దర్శి,పెన్ పవర్ జులై 18

దర్శి మండలము,తూర్పు వీరయ పాలెం స్కూల్లో టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ వేర్పాటు చేసిన మొక్కలను,కడియాల లలిత్ సాగర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లలిత్ సాగర్ మాట్లాడుతు పచ్చదనం పరిశుభ్రత పరిరక్షణ కోసం మనమందరం పాటు పడాలి అని చూసించారు. అటవీ శాతం పెంచాలి అని అన్నారు. అడవులు వలన ప్రకృతి సమతుల్యత వస్తుంది అని, అందుకని ప్రతి ఒక్కరు కూడా మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణ కోసం పని చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు మండా ది మల్లికార్జున,ఉలవ వెంకటరావు, ముప్పరాజు వెంకటేశ్వర్లు, స్కూల్ ఉపాధ్యులు మహిళలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, త్రాగునీటి పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

### పొదిలి ఎంపీడీవో గౌసియా బేగం

పొదిలి, పెన్‌పవర్ జూలై 18

గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీటిపట్ల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని పొదిలి మండల అభివృద్ధి అధికారి షేక్ గౌసియా బేగం ఆదేశించారు గురువారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గౌసియా బేగం మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో గౌస్యాబేగం మాట్లాడుతూ ప్రస్తుతము సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, డయేరియా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు ఆయా వ్యాధుల పట్ల ప్రజలకు సరైన అవగాహన కలిగించాలని కోరారు అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిందిగా ఆమె పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు పంచాయతీ కార్యదర్శులు తమ విధుల నిర్వహణ పట్ల ఎటువంటి అలసత్వం వహించిన ఊరుకునేదే లేదని ఎంపీడీవో గౌసియా బేగం హెచ్చరించారు అలాగే మండలంలో ఈనెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఆధార్ ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నామని ఆధార్ కార్డు లేని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకునేలా కార్యదర్శులు చూడాలని ఎంపీడీవో గౌసియా బేగం సూచించారు ఈ సమావేశంలో ఈఓఆర్డితోపాటు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# దర్శి ప్రభుత్వ హాస్పిటల్‌ని అకస్మిక పరిశీలన చేసిన డా.గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, పెన్ పవర్ జూలై 18

దర్శి పట్టణం లోని ప్రభుత్వ హాస్పిటల్ ని పరిశీలించిన దర్శి నియోజకవర్గ కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వారితో పాటుగా దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, హాస్పిటల్ హెడ్ డాక్టర్ సుమన్ , ఇతర డాక్టర్స్ ఉన్నారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ అయిదేళ్ల అనారోగ్యానికి పూర్తిస్థాయిలో చికిత్స చేయడమే కూటమి ప్రభుత్వం ముందున్న తక్షణ కర్తవ్యమన్నారు దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి . అయిదేళ్ల పాటు జగన్ రెడ్డి మార్కు కనికట్టు కేటాయింపులు, మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకాలపై శీతకన్ను, అంతు లేని అవినీతితో ప్రజారోగ్య రంగమే వెంటిలేటర్‌పై చేరిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడవన్నీ చక్కదిద్ది ప్రజల ఆరోగ్యాలకు భరోసా ఇవ్వడమే ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా తీసుకుందన్నారు. గురువారం దర్శి ప్రభుత్వ ఆస్పత్రిని గొట్టిపాటి లక్ష్మి ఆకస్మికంగా వెళ్లి పరిశీలిచారు. అన్ని విభాగాల్లోకి వెళ్లి రోగులకు అందుతున్న సేవలు, వసతుల గురించి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో మాట్లాడి ఆస్పత్రి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. విభాగాల వారీగా సమస్యలు, ఆస్పత్రికి కావాల్సిన పరికరాలు, సిబ్బంది, ఇతర వివరాలు హాస్పటల్ లో ఉన్న డాక్టర్ సుమన్ ని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కి ముఖ్యంగా మార్చురి గది అవసరం అని డాక్టర్ చెప్పగా ఎస్టిమేషన్ వేపించి శాంక్షన్ చెపిస్తాను అన్నారు డెలివరికి సంభందించిన ఏక్యూప్ మెంట్ మిషనరీ అడిగారు



ఆ మిషనరీ తానే స్వయంగా ట్రస్ట్ ద్వారా సమకూరుస్తానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ హామీ ఇచ్చారు. హాస్పిటల్ లో తాగునిటీ సమస్య ఉందని చెప్పగా.. వాటర్ ప్లాంట్ ని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు హాస్పిటల్ లోని అన్నీ విభాగలు తానే స్వయం గా తిరిగి క్షుణ్ణం పరిశీలించారు.హాస్పిటల్ లో ఎంతమంది డాక్టర్ లు ఉన్నారో రిజిస్టార్, స్టాఫ్ రిజిస్టార్, పరిశీలించారు. నియోజకవర్గస్థాయి ఆసుపత్రిలో ఏమాత్రం లేదని ఒక డాక్టర్ గా నాకు ఇక్కడ వస్తువులు చూశాక ఆవేదన కలిగిస్తుంది అన్నారు. నేను ఒక డాక్టర్ గా నా మొదటి ప్రాధాన్యత నియోజకవర్గం పేద వర్గాలకు వైద్యవస్థ కల్పించడం నా బాధ్యత అన్నారు. ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు దర్శి ఆసుపత్రి అభివృద్ధికి హామీ ఇచ్చారని తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన వస్తువుల కల్పనకు అవసరమైన



నిధులు మంజూరుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ని, అదేవిధంగా జిల్లా మంత్రివర్యులు డోలా వీరాంజనేయులుని, గొట్టిపాటి రవికుమార్ ని అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని కలిసి ఆసుపత్రి అభివృద్ధి చేసి ప్రజలందరికీ వైద్యం అందుబాటులోకి తేవడమే నా ధ్యేయమన్నారు. అక్కడి రోగులను అడిగి వారి బాధలను అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ఆవరణలో వస్తువులు, మార్చరీ రూమ్ ఏర్పాటు పరిసరాల పరిశుభ్రత శానిటరీ, మెరుగుదల మరుగుదొడ్ల క్లీనింగ్, గ్రినరీ ఇలా ఆసుపత్రిని సుందరంగా తీర్చిదిద్ది అన్ని రంగులతో దర్శి నియోజకవర్గ స్థాయి ఆసుపత్రిగా రూపుదిద్దుకునే విధంగా కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమం లో దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్ లు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలి

### రాష్ట్ర సిఐటియు అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు

పొదిలి, పెన్ పవర్ జూలై 18



కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర సిఐటియు అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు చెప్పారు. పొదిలి పట్టణ శివారులోని కాటూరి వారి పాలెం గ్రామంలో గల కళ్యాణమంటపంలో రెండు రోజుల నుండి సిఐటియు జిల్లాస్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కాగా గురువారం నాడు ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర సిఐటి అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో కార్మికులకు ఉద్యోగ భద్రత కరువైందని విమర్శించారు మోడీ పాలనలో కార్మికుల హక్కుల కు భంగం కలుగుతుందన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు కార్మికుల గొంతులకు బుధి బండలుగా మారుతున్నాయని నాగేశ్వరరావు ఆక్షేపించారు అంతేగాక నరేంద్ర మోడీ పాలనలో హార్దిక అస మానతలు కూడా పెరిగాయని ఆయన విమర్శలు గుప్పించారు నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్ ధరలు పెరగడం వల్ల ఉద్యోగ , కార్మిక, వ్యవసాయ కూలీల కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తుందని, 16 లక్షల కోట్లు కార్పొరేట్లకు రాయితీలు ఇచ్చిన మోడీ ప్రభుత్వం కార్మికులు కర్షకుల పై మాత్రం అధిక భారాలు మోపుతోందని నాగేశ్వరరావు ఆక్షేపించారు ప్రభుత్వ రంగ సంస్థల్లో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, గౌరవ వేతనం లాంటి పేర్లతో తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని నాగేశ్వరరావు విమర్శించారు చిరుద్యోగులను బెదిరింపులకు పాల్పడితే ఊరుకునేది లేదని, ఈ విషయమై ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని నాగేశ్వరరావు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరు ఎంపీ పి.సి మోహన్‌తో భేటి అయిన ఎంపీటీసీ ఆకుపాటి





పెన్ పవర్ పామూరు జూలై 18

బెంగళూరు సెంట్రల్ ఎంపీ పి.సి మోహన్ వరుసగా నాలుగోవ సారి ఎంపీ గా ఏన్నికైన్నందున వారిని మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి శాలువ పూలమాలతో సత్కరించిన టీడీపీ యువ నాయకులు పామురు పట్టణ రెండో ప్రదేశిక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. ఎంపీ పి.సి మోహన్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కాపు బలిజ నేతలతో ఉన్న పరిచయాలు గురించి చెప్పుకొచ్చారు కావున బలిజ అభ్యున్నతకు తనదైన శైలిలో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంట సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రకాశం జిల్లా చైర్మన్ గాడి మహేంద్ర ,జెఏసి కన్వీనర్ ధన శేఖర్ , పెంచికల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సేవా నట సామ్రాట్ భూషణ్ పురస్కారం అందుకున్న డాక్టర్ మద్దాలి మాధవరావు..

స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జూలై,18

లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా మరియు ఎల్.సి.ఎస్.ఫౌండేషన్ సంయుక్తంగా శ్రీశైలం దేవస్థానంలోని కళావేదిక ప్రాంగణంలో జాతీయ కూచిపూడి నాట్య సమ్మేళనం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ అభయ సేవ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాలి మాధవరావుకు "అంతర్జాతీయ సేవా నట సామ్రాట్ భూషణ్" పురస్కారం ను దేవాలయ కార్యనిర్వాహకధికారి పెద్దిరాజు మరియు దేవాలయ కార్యనిర్వహణ సిబ్బంది చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులుగా ఎన్.హెచ్.ఆర్.ఓ. వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్ ఎన్.హెచ్.ఆర్.ఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.శేఖర్ అలానే ఇమ్మడిశెట్టి హనుమంతరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్సిఎస్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా చీమకుర్తికు చెందిన డాక్టర్ మద్దాలి మాధవరావు ఇప్పటివరకు 4000 సేవా కార్యక్రమాలతో పాటు, 600 పురస్కారాలు తో పాటు రజక పత్రాలు 30, 25 స్వర్ణ కంకణాలు 25 నంది పురస్కారాలు, ఆరు గౌరవ డాక్టరేట్స్ అందుకోవటం తో పాటు 25 బిరుదులు, లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్స్ 45 అందుకోవడం గొప్ప విషయమని,కేవలం మాధవరావుకే సాధ్యమవుతుందని అన్నారు.అనంతరం లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేశ్వరావు మాట్లాడుతూ మద్దాలి మాధవరావుకు కష్టాలేమి కొత్తవి కాదని, నిండు మనసుతో సాయం చేయటంలో తనకంటూ ప్రత్యేకమైన శైలి ఏర్పాటు చేసుకున్నారని, ఆకలి వేసిన ప్రతి వాడి కడుపున నింపే నింపడమే ఆయన లక్ష్యమని అలానే ఎందరికో స్ఫూర్తిదాతవుగా నిలిచారని డాక్టర్ మద్ధాలి మాధవరావు ను ప్రశంసించారు.ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదరించి వారికి కావలసిన నిత్యవసరం సరుకులతో పాటు అనేకమంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేపట్టి దివ్యాంగులకు వీల్ చైర్లను అందజేశారు.అలానే చీమకుర్తి



పట్టణంలో ఘంటసాల విగ్రహం ఏర్పాటు చేశారని ఇప్పుడు గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహం ను త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాలు చేయటం ఆషామాషీ విషయం కాదని తెలిపారు. అలానే డాక్టర్ మద్దళి చేస్తున్న సేవలను గుర్తించి జాతీయం కూచిపూడి నాట్య సమ్మేళనం లో అంతర్జాతీయ సేవ నట సామ్రాట్ భూషణ్ పురస్కారము ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. అనంతరం ఆయనను సత్కరించి మేమెంటో, సర్టిఫికెట్, అందజేసి గౌరవ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యావేత్త డాక్టర్ కొలకలూరి రవిబాబు, కళా విభూషణ్ సామ్రాట్, సినిగేయ రచయిత డాక్టర్ మధుర శ్రీ, షేక్ నాసిర్ అహ్మద్ తో పాటు మద్దాలకి పలు స్వచ్ఛంద సంస్థలు,జిల్లాలోని కళాకారులు,అభిమానులు పలువురు బ్రాహ్మణ సంఘం నాయకులు అభినందనలు తెలియజేశారు.

# హెల్మెట్ ధారణతో ప్రయాణం అన్ని విధాల శ్రేయస్కరం

### పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష స్పష్టం



పొదిలి, పెన్ పవర్ జూలై 18

హెల్మెట్ ధరించి వాహన ప్రయాణం చేయడం అన్ని విధాల ఎంతో శ్రేయస్కరమని పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష స్పష్టం చేశారు గురువారం నాడు ప్రకాశం జిల్లా న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై పొదిలి పట్టణంలో అవగాహన ర్యాలీ జరిగింది ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష మాట్లాడుతూ హెల్మెట్ ధరించి వాహన ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు వాహన ప్రయాణం చేసేటప్పుడు సెల్ ఫోన్ తో మాట్లాడడం, ఇయర్ ఫోన్స్ వినియోగించడం లాంటి వాటిని పాల్పడకూడదని ఆమె తెలిపారు వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానానికి చేరాలన్నా తలంపుతో ప్రయాణం చేయాలని, ప్రయాణ సమయంలో అవసరమైన జాగ్రత్తలను తీసుకుంటే ప్రమాదాలు నివారించవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు అధిక స్పీడు, నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం ప్రమాదాలకు మూల కారణమని న్యాయమూర్తి ప్రత్యూష చెప్పారు ఈ కార్యక్రమంలో పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మల్లికార్జున రావు, పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ జి కోటయ్య, బార్ అసోసియేషన్ నాయకులు ఎం.వి రమణ కిషోర్, షేక్ షబ్బీర్, ఎస్ ఎం భాష తోపాటు పలువురు న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకు ఏర్పాటు స్థలాన్ని పరిశీలించిన మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

### వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేయాలని అందిన దరఖాస్తు రికార్డులను పరిశీలించిన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



కొమరోలు పెన్ పవర్ జూలై 18

కొనుగోలు పట్టణానికి ఉత్తరం వైపున వైయస్సార్ జిల్లా కడప అమరావతి హైవే పక్కన నూతనంగా పెట్రోల్ బంకు ఏర్పాటు చేయుటకు గల స్థలాన్ని గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా పరిశీలించారు కొమరోలు పట్టణానికి చెందిన దేవర రమేష్ ఎడమ కళ్ళు ఇలాక లోని 21 సర్వే నెంబర్లు ఒక ఎకరా 93 సెంట్లు రైతు వద్ద వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు సదరు భూమిలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుటకు నిర్ణయించుకోగా వ్యవసాయ భూమిగా ఉన్న సదరు పొలాన్ని వ్యవసాయేతర భూమిగా మార్పు చేయాలని కోరుతూ దేవర రమేష్ సబ్ కలెక్టర్కు దరఖాస్తు చేసుకున్నారు ఆ మేరకు మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా గురువారం కొమరోలు సమీపంలో గల వ్యవసాయ భూమిని అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. 81 సర్వే నెంబర్ లోని ఒక ఎకరా 93 సెంట్ల వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేసేందుకు ప్రభుత్వ నిబంధనల మేరకు అవసరమైన చలానాలు చెల్లించారని కొమరోలు తాసిల్దార్ మల్లికార్జున నాయుడు సబ్ కలెక్టర్ కు వివరించారు. అందుకు సంతృప్తి చెందిన సబ్ కలెక్టర్ సదరు వ్యవసాయ భూమిని వ్యవసాయతర భూమిగా మార్పు చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఆ కార్యక్రమంలో ఎడమ కళ్ళు విఆర్ఓ ఆర్వి రమణ , సచివాలయం సర్వేయర్, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# సిసిఆర్‌సి కార్డుల మంజూరు పై కౌలు రైతులకు అవగాహన

# వ్యవసాయ అధికారి జవహార్ లాల్ నాయక్

**పెద్ద దోర్నాల ,పెన్ పవర్ జూలై 18**

కౌలు రైతులకు ప్రభుత్వం మంజూరు చేయనున్న సి సి ఆర్ సి కార్డులపై కౌలు రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం మండలంలోని యడవల్లి అలాగే దోర్నాల 3 రైతు సేవా కేంద్ర పరిధిలో మండల వ్యవసాయ అధికారిని డి. జవహార్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ అధికారి జవహార్ లాల్ నాయక్ మాట్లాడుతూ పౌలు రైతులకు సిసిఆర్ సి పత్రాలు పంపిణీ చేశామని అన్నారు చేయడం జరిగింది భూమి యజమాని నుంచి భూమిని కౌలుకు తీసుకునే కౌలు రైతులు భూమి యజమాని నుంచి అగ్రిమెంటు చేసుకోవాలని, దానితోపాటు భూమి యజమాని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ ని కూడా పొందాలని వివరించారు. కౌలు చేసుకునే భూమిపై క్రయ,విక్రయాలు ,ముటేషన్, భూమి తనఖా పెట్టి బ్యాంకుల ద్వారా రుణాలు పొందటం, తదితర హక్కులు కేవలం భూమి యజమానికి మాత్రమే ఉంటాయని, అయితే భూమి యజమానులకు ప్రభుత్వ పరంగా అందే అన్ని సబ్సిడీ పథకాలు కౌలు రైతులకు వర్తిస్తాయని



వివరించారు. కౌలు రైతులు కేవలం తమ సాగు చేస్తున్న పంటపై మాత్రమే బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చని ,పంట సాగు దిగుబడి పై కౌలు రైతులకు హక్కు ఉంటుందని ఆయన తెలిపారు. భూమి యజమాని ద్వారా చేసుకున్న అగ్రిమెంట్ కాల పరిమితి కేవలం 11 మాసాలు మాత్రమే ఉంటుందని వారు చెప్పారు. కావున కౌలు రైతులు భూమి యజమాని నుంచి పొందిన అగ్రిమెంటు ,ఆధార్ కార్డు ,పట్టాదారు పుస్తకం జిరాక్స్



కాపీలతోపాటు కౌలు రైతు యొక్క ఆధార్ కార్డు ,బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు ,ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో లను సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారికి అందజేయాలని తెలిపారు.ఆ మేరకు వాటిని పరిశీలించి అర్హులైన కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల వీఆర్వోలు, వ్యవసాయ వి ఏ ఏలు, కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ నిర్వహణ తీరు ప్రశంసనీయం- ఎంపిడిఓ శర్మ



**వేటపాలెం, జూలై 18,పెన్ పవర్**

నర్సరీ నిర్వహణ తీరు ప్రశంస నీయమని,నర్సరీ నిర్వా హకులు శవనం చంద్రారెడ్డిని, వేటపాలెం ఎంపిడిఓ ఎం.వి. యస్.శర్మ అభినందించారు. వేటపాలెం మండలం,అక్కాయ పాలెంపంచాయతీ, లక్ష్మీ పురం గ్రామం నందు, ప్రొటెక్ట్ సంస్థ ఆ ధ్వర్యంలో, ఆంధ్ర ప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డ్ విజయ వాడ వారి సౌజన్యంతో, నిర్వ హిస్తున్న నర్సరీని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం వీఎస్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శర్మ మా ట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వారి ఇళ్ల ముందు ఔషధ మొక్కలు పెంచు కొని, ఆరోగ్యం పై అవ గాహన కల్గి ఉండాలన్నారు. వర్షాకాలంలో మాసుపత్రి, తు లసి, రణపాల, శంకు పూలు మొక్కలు, మారేడు, వావిలి, సరస్వతి, వమ్మ, అవిశ, కాడ జముడు, ఉత్తరేణి, నల్లేరు, గ న్నేరు, కొడిస పాల, జల బ్రాహ్మి తదితర మొక్కలు, ఆసక్తి కలిగి న రైతులకు, పొదుపు మహిళ లకు అందజేస్తామని తెలిపారు. అలాగే గుడి ప్రాంగణాలలో పెం చుకొనే దైవ వృక్షాలను కూడా, దేవాలయాలకు అందజేస్తామ న్నారు. కార్యక్రమంలో ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి యస్.చంద్రా రెడ్డి, దేశాయి పేట పంచాయతీ కార్యదర్శి యం. శ్రీనివాసరావు, వాచ్ అండ్ వార్డ్ కృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

## ఈ నామ్ భూముల రికార్డులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సుబ్బారావు




**పెన్ పవర్, సంతమాగులూరు, జులై 18**

గోపాపురం లోని ఈ నామ్ భూముల పరిష్కారానికి ప్రభుత్వం రైతుల సమస్యలు తీర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన సంతమాగులూరు లోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు, రైతులతో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో అడవి పాలెం సమీపంలో ఉన్న గోపాపురం ఈనం భూముల రికార్డులను జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు పరిశీలించారు. భూములకు సంబంధించిన రైతులు దానికి సంబంధించిన పత్రాలను జాగ్రత్త పరచుకోవాలన్నారు. భూమి మీద ఉన్న ప్రతి రైతుకు ఫారం 8 ద్వారా భూమి యాజమాన్య హక్కు పత్రం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం గోపాపురం ఈ నామ్ భూముల రికార్డులను ఆయన పరిశీలించారు. చీరాల ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ ఎన్ని బర్ల ఎలమంద, తాసిల్దార్ ప్రశాంతి, ఆర్ ఐ రవి నాయక్, మండల సర్వేయర్ సాంబశివరావురైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేడ్ పాయింట్లు సాధించేందుకు మెటీరియల్ దోహదం

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 18**

రాష్ట్రంలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల కోసం,నిష్ణాతులైన వారు రూపొందించిన మెటీరియల్ విద్యా వ్యవస్థలో ఎంతగానో ఉపయోగపడుతుందని ఫోరం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం తరఫున మన రాష్ట్రంలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల కోసం మరియు విద్యార్థుల కోసం నిష్ణాతులైన ఎస్ఆర్పి, డిఆర్పి టెస్ట్ బుక్ రైటర్ ల చె రూపొందించబడిన మెటీరియల్ ను రాష్ట్ర పరీక్షా విభాగం సంచాలకులు డి దేవానంద్ రెడ్డి చేతులమీదుగా విజయవాడలో ఆవిష్కరించడం జరిగిందన్నారు. మురళీమోహన్ మాట్లాడుతూ " సాంఘిక శాస్త్రంలో 10 కి 10 గ్రేడ్ పాయింట్లు సాధించడానికి ఈ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తెలిపారు" ఈ కార్యక్రమంలో స్టేట్ ఉపాధ్యక్షులు కె రాజేశ్వరరావు,జాకబ్ తదితరులున్నారు.



## జరిమానా భరించడం కంటే

# హెల్మెట్ ధరించడం మేలు

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి వెల్లడి..




**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్ ఒంగోలు జులై 18**

జరిమానా భరించడం కంటే హెల్మెట్ ధరించడం మేలని, సమాజంలో బాధ్యత కలిగిన వ్యక్తిగా ప్రవర్తించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి అన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల ప్రకారం గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడం అనే అంశం మీద జరిగిన అవగాహన ర్యాలీ ప్రారంభిస్తూ న్యాయమూర్తి మాట్లాడారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల న్యాయ సేవ అధికారి కమిటీల్లోను మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సమాజంలో ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలని తద్వారా రాబోయే ప్రమాదాలను నివారించవచ్చని, అలసత్వంతో కూడిన వాహన ప్రయాణం వలన ఒక్కొక్కసారి ప్రాణాపాయం కూడా సంభవించవచ్చని వీటిని నివారించడానికి ప్రతి ఒక్కరూ వాహనంలో వెనక కూర్చున్న వారితో పాటు హెల్మెట్ ధరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి డి.అమ్మన్నరాజా,పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ నరసింహ రాజు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్యాంబాబు, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు, అడిషనల్ ఎస్పీలు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, న్యాయవాదులు, ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల విద్యార్థులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సరసమైన ధరలకు నిత్యవసర వస్తువులు పంపిణీ

### బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్ మల్లికార్జున నాయుడు



**కొమరోలు పెన్ పవర్ జూలై 18**

ప్రత్యేక విక్రయ కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులను సరసమైన ధరలకు విక్రయించేందుకు నిర్ణయించిందని కొమరోలు తాసిల్దార్ మల్లికార్జున నాయుడు తెలిపారు. కొమరోలు లోని గంగిశెట్టి శ్రీనివాసులు చెందిన కిరాణా దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు బియ్యం, కందిపప్పు విక్రయించేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు .సదరు కౌంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాసిల్దార్ మల్లికార్జున నాయుడు, ఎంపీడీవో నరసింహారావు, కొమరోలు మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కౌంటర్ కు ప్రారంభోత్సవం చేసిన అనంతరం తాసిల్దార్ మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి పేదలు చాలా ఇబ్బందులు గురవుతున్నట్లుగా ప్రభుత్వం గుర్తించిందని, అయితే సరసమైన ధరలకు నిత్యవసర వస్తువులు అందజేసి పేద ప్రజలను ఆదుకోవాలనఆదుకోవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు బజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ షాపులలో ప్రత్యేక



కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నదని ఆయన చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో కందిపప్పు కిలో 181 రూపాయలకు విక్రయిస్తుండగా ,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్ల ద్వారా 160 రూపాయలకే విక్రయించేందుకు చర్యలు తీసుకున్నదని, అలాగే ఒక రకం కిలో బియ్యం 55 రూపాయల 85 పైసలుగా విక్రయిస్తుండగా, సదురు బియ్యాన్ని కౌంటర్ల ద్వారా 49 రూపాయలకు ,రెండవ రకం బియ్యం 52-40 రూపాయలుగా ఉండగా ఆ బియ్యాన్ని 48 రూపాయలకు విక్రయించేందుకు నిర్ణయించినట్లుగా ఆయన చెప్పారు. రాబోవు రోజులలో కొమరోలు మరికొన్ని కౌంటర్లు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు .కావున పేద వినియోగదారులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో కొమరోలు విఆర్ఓ రమణారావు , గిద్దలూరు ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ షేక్ రసూల్ , దుకాణం యజమాని గంగిశెట్టి శ్రీనివాసులు, పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు, జనసేన పార్టీ మండల ఇన్చార్జి గజ్జలకొండ నారాయణ, ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలో దొంగలు పడ్డారు..



**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 18**

పుల్లల చెరువు మండల కేంద్రము ఎస్సీ పాఠశాలలో చోరీ జరగడం కలకలం రేపుతోంది. కార్పొరేట్‌ను తలదన్నేలా మౌళిక వసతులు సమకూరాయి. ఇందులో భాగంగానే గత ప్రభుత్వం నాడు- నేడు పథకం కింద పాఠశాలల రూపు రేఖలను సమూలంగా మార్చారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా వసతులు కల్పించారు. పిల్లల చదువుకు కావాల్సిన వస్తువులను విద్యాకానుక పేరుతో అందిస్తున్నారు. పిల్లలు చదువులో రాణించాలంటే ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో పౌష్టికాహారం అందిస్తున్నారు. రోజుకో మెనూతో పాటు కోడిగుడ్లు, రాగిజావ, చిక్కీ అందజేస్తున్నారు. దీంతో పిల్లలు ఆడుతూ పాడుతూ పాఠశాల మెట్లెక్కి సంతోషంగా విద్యనభ్యసిస్తున్నారు. అలాంటి పాఠశాలలో దొంగతనం జరగటం విద్యార్థుల తల్లిదండ్రులు ఆశ్చర్యానికి గురయ్యారు.ఇటీవల పాఠశాలలకు వరస సెలవులు వచ్చాయి.ఇదే అదునుగా చేసుకొని గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. పిల్లల బాత్రూమ్ కుళాయిలు,చేతులు కడుగుకునే నీళ్ళ కుళాయిలు, ఇతర సామాగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు.ఈ విషయం తెలుసుకున్న పాఠశాల ఇన్ ఛార్జి, ప్రధానోపాధ్యాయునిరాలు ప్రియాంక పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎస్సై ఫాతిమా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే చోరీ జరిగిన ఘటనా స్థలాని పరిశీలించి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.



## రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రిటైల్ దుకాణాలను ప్రారంభించిన తాసిల్దార్ హమీద్




**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 18**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీ షణ్ముఖ గోవర్ధన్ ట్రేడర్స్ గురువారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు బజార్లు - పెద్ద సంస్థ గత రిటైల్ దుకాణాన్ని లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మార్వో ఎస్ఎం హమీద్, ఎంపీడీవో నాసర్ రెడ్డి, రిటైల్ దుకాణం నందు కందిపప్పు కేవలం 160 రూపాయలకు,బియ్యం (స్టీమ్డ్ ) మొదటి రకం49 రూపాయలు,బియ్యం రెండవ రకం 48 రూపాయలకు రిటైల్ దుకాణం నందు అందుబాటులో ఉన్నట్లు మండల ఎన్ఫోర్స్మెంట్ డిటి తిరుపతిరెడ్డి తెలియజేశారు, ఈ సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిమండల తాసిల్దార్ హమీద్ కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి, మండల తాసిల్దార్ హమీద్, మండల రెవెన్యూ సిబ్బంది, సునీత, ఏడుకొండలు, కాశి ఈశ్వర్ రెడ్డి, వెలుదండ నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీ మోహన్ రావు. పి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా ఎస్పీకు శుభాకాంక్షలు తెలిపిన శివారెడ్డి..




**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,18**

భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి ప్రకాశం జిల్లా నూతన ఎస్పీ ఏఆర్ దామోదర్ ను కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు.ఆయన తో పాటు భారతీయ జనతా పార్టీ ఉప అధ్యక్షులు రాయపాటి అజయ్ కుమార్ వున్నారు.

## తగ్గింపురేట్లతో నిత్యవసర సరుకులు





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 18**

రాష్ట్రంలోని తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం పేద మధ్యతరగతి నిరుపేద వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా తక్కువ రేట్లతో నాణ్యమైన సరుకులు పంపిణీకి రంగం సిద్ధం చేసిందని వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, భట్టిప్రోలు గ్రామ పంచాయతీ సభ్యులు బట్టు మల్లికార్జునరావు అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు అమ్మకం ప్రత్యేక కౌంటర్ డిపోను మల్లికార్జున రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ ఫైన్ రకం స్టీమ్ బియ్యం కి లో రూ 55.85 పైసలు ఉండగా, రూ ప్రభుత్వం రూ49 లకే అందిస్తున్నదన్నారు. ఫైన్ రకం ముడి బియ్యం రూ 52.40లు ఉండగా రూ 48 లకే లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. అదేవిధంగా దేశవాళీ కందిపప్పు రూ 181లు ఉండగా రూ 160 లకే అందించనున్నట్లు మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి రవీంద్ర, భట్టిప్రోలు డిప్యూటీ తహసిల్దారు శ్రీనివాసరావు,ఆర్ ఐ పి శివరామకృష్ణ. తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీనర్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ కనపర్తి సుందరరావు,వీఆర్వో అంబటి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ విజయసాయిరెడ్డిని అరెస్ట్ చెయ్యాలి

### -వేల్పూరిశ్రీనివాసరావు

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 18**



మహిళల జీవితాలను నాశనం చేస్తున్న ఎంపీ విజయసాయి రెడ్డిని వెంటే అరెస్ట్ చేయాల ని సౌత్ ఇండియన్ కాపు సంఘం ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. శాంతి భర్త మదన్మోహన్ ఆరోపణలకు సమాదానం చెప్పకుండా, జర్నలిస్టులను బ్లాక్ మెయిల్ చేస్తున్న సమాజ ద్రోహి విజయసాయి రెడ్డి ఎంపీ సభ్యత్వం ను రద్దు చేయాలని లోక్‌సభ స్పీకర్ కు శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.పెద్దల సభలోసాయిరెడ్డి వంటి వ్యక్తి పనికిరారని, ఆయన వైఖరి సభ్య సమాజానికి సిగ్గుచేటు అని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# సెయింట్ ఆన్స్‌లో అంబరాన్ని అంటిన సంబరాలు

## ఎ.పి.ఇ.ఎ.పి.సెట్ - 2024 కన్వీనర్ కోటాలో 100శాతం సీట్లు భర్తీ

**చీరాల, జూలై 18,పెన్ పవర్**

ఆంధ్ర ప్రదేశ్ ఇంజనీరింగ్ అగ్రి కల్చర్, ఫార్మసి కామన్ ఎంట్ర న్స్ టెస్ట్-2024 నందు కన్వీనర్ కోటాలో, చీరాల సెయింట్ ఆ న్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో,100 శాతం సీట్లు భర్తీ అయిన ట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెం ట్ శ్రీమంతుల లక్ష్మణ రావు లు సంయుక్తంగా తెలియజేశారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల 2001లో సంవత్సరం లో, 3 కోర్సులతో 180 సీట్లతో, ఫౌండర్ ఛైర్మన్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు చే స్థాపించబడి ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకే షన్ న్యూఢిల్లీ జవహర్లాల్ నె హ్రూ టెక్నలాజికల్ యూనివర్సి టీ, కాకినాడ వారిచే శాశ్వత గుర్తింపు పొందింది. యూనివర్సి టీ గ్రాంట్స్ కమీషన్ వారిచే 2 యఫ్, 12 బి గుర్తింపు,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము చే ఎ గ్రేడ్ గుర్తింపు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ వారిచే శాశ్వత గుర్తింపు పొందింది. అది నేడు బి.టెక్ కోర్సులతో, యం.టెక్, యం.బి.ఎ, యం.సి.ఎ, పాలిటె క్నిక్, బి.పార్మసి., యం. ఫార్మసి కోర్సుల తో అభివృద్ధి చెంది, అటానమస్ హోదాను సాధిం చింది. 200 యం.బి. పియస్ స్పీడ్ కలిగిన ఇంటర్ నెట్ సౌక ర్యంతో, అత్యంత ఆధునిక స దుపాయాలతో, 1500 కంప్యూ టర్స్ తో కూడిన ల్యాబోరేటరీ లు, 200 మందికి పైగా అధ్యా పకులు, అందులో 1/3 వంతు పి. హెచ్.డి విద్యార్హతతో కల్గిన అధ్యాపకులు, ఐ.ఐ.టి.,యన్. ఐ.టి విద్యాసంస్థలలో విద్యా భ్యాసం చేసిన అధ్యాపక బృం దం కలిగిన విద్యాసంస్థ. కళా శాల విద్యార్థులలో, 38 మంది విద్యార్థులు ప్రతిభా అవార్డులు పొంది, ఆంధ్ర ప్రదేశ్ లో 4వ స్థానంలో నిలచిన కళాశాల. సెంటర్ ఫర్ సి.ఐ.జి.యస్ (సెంటర్ ఫర్ జి.యన్. యస్ ఇస్రో స్టడీస్) కళాశాలలో 2016లో స్థాపించి, స్పేస్ టెక్నాలజీలలో ఇస్రో మిషన్స్లో పాలు పంచుకుంటుంది.



కళాశాలలో సీమెన్స్ వారి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ టెక్నికల్ డెవలప్మెంట్ స్టడీస్, 2016లో స్థాపించి, రు.2.5 కోట్ల ఖర్చు తో, విద్యార్థులకు 6 ఆధునిక ల్యాబొరేటరీలను నిర్మించి, ప్ర పంచ స్థాయి ప్రమాణాలతో, కళాశాలలో బి.టెక్ లో 9 కోర్సు లు, యం.టెక్ లో 5 కోర్సులు, యం.బి.ఎ., యం.సి.ఎ కోర్సు లతో పాటు, పాలిటెక్నిక్ కోర్సు లను,అత్యంత బోధనానుభవం కలిగిన అధ్యాపకులచే, విద్యా ర్థులకు బోధన చేయటం జరు గుతుంది. కళాశాలలో ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ పార్టనర్ షిప్ సెల్ ద్వారా, పరిశ్రమలకు విద్యార్థు లకు మధ్య గల అగాధాన్ని తగ్గించి, విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు తగ్గట్లుగా,తీర్చి దిద్దటం, ఐఐటి ముంబాయి, ఇన్ఫోసిస్ కాంపస్ కనక్ట్, విప్రో మిషన్ ఎక్స్ -10, ఐ.బి.యం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లతో, విద్యార్థులకు అత్యంత ఆధుని క టెక్నాలజీలను బోధించటం, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ద్వారా, విద్యార్థులకు ట్రైనింగ్ సౌకర్యాలను కల్పించి, ఇన్ఫో సిస్, టి.సి.యస్, విప్రో, కాగ్ని జెంట్ వంటి ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీలలో, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుండటం జరుగుతుంది. విద్యార్థులకు బి.టెక్ డిగ్రీతో పాటు, మైనర్ డిగ్రీ, హానర్ డిగ్రీ అవకాశాలను కూడా



కల్పిస్తున్నారు. దీనివల న విద్యార్థులకు ఆధునిక పరిశ్ర మలకు అవసరమైన, అడ్వా న్స్ కోర్సులైన రోబోటిక్స్, ఆర్టి ఫిషియల్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్, మెషీన్ లెర్నింగ్, ఇంటర్నె ట్ అఫ్ థింగ్స్, ఎలక్ట్రిక్ వెహి కల్, 3డి పేయింటింగ్, వాటిలో నైపుణ్యలను సాధించుటకు అవకాశము కలుగుతుంది. బా పట్ల జిల్లాలో 100శాతం సీట్లు భర్తీ అయిన ఇంజనీరింగ్ కళా శాలల్లో, చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి ఒకటి అని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించ టానికి, ఇది ఎంతగానో తోడ్ప డుతుందని తెలిపారు. తమ పై నమ్మకం ఉంచి, పిల్లలను కళా శాలలో చేర్చినందుకు, కళాశా ల యాజమాన్య ప్రతినిధులు, విద్యార్థుల తల్లి తండ్రులకు కృ తజ్ఞతలను తెలియజేశారు. కన్వీనర్ కోటాలో 100శాతం సీట్లు భర్తీ అయిన సంద ర్భంగా, కళాశాలలో విద్యార్థులు ఆనం దోత్సాహాల మధ్య, భారీ కేకు ను కోసి, భారీగా బాణసంచా కాల్చి, హర్షం వ్యక్తం చేయడం తో, సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు కళాశా ల యాజమాన్యానికి అభినం దనలు తెలియజేశారు.

# విజయసాయిరెడ్డి వ్యాక్యలు సముచితం కాదు

ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో నిరసన ,తహశీల్దారుకు వినతిపత్రం





**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ జులై 18**

సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న మీడియాను కించపరుస్తు పరుషపదజాలంతో వైసిపి నేత విజయసాయిరెడ్డి దూషించడం సముచితం కాదని ది ప్రెస్ క్లబ్ యర్రగొండపాలెం ఖండించింది. గురువారం స్ధానిక తహశీల్దారు కార్యలయం ఎదుట ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో జర్నలిస్టులపై,మీడియాపై విజయసాయిరెడ్డి అనుచిత వ్యాక్యలపై నిరసన తెలిపి ,జర్నలిస్టులను కించపరిచడం సరైన పద్ధతి కాదని ,జర్నలిస్టులకు విజయసాయిరెడ్డి క్షమాపణ చెప్పాలంటు నినాదాలు చేసారు.ఈ కార్యక్రమంలో ది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాకర్లకోటయ్య మాట్లాడుతు వాస్తవాలను వెలికితీసే జర్నలిస్టుల వృత్తిని కించపరిచే విధంగా, నానా దుర్భాషలాడుతు మాట్లాడిన విజయసాయిరెడ్డి తీరు వివాదస్పదం అని,మీడియాను చిన్నచూపు చూస్తు,మీడియా ప్రతినిధులను వ్యక్తిగతంగా దూషించడం, అసహనం కోల్పోయి మాట్లాడం యావత్ మీడియాను ఆలోచింపచేసిందని అన్నారు.విజయసాయిరెడ్డి చేసిన అసంబద్ధ వ్యాక్యులకు క్షమాపణ చెప్పాలని అన్నారు.అనంతరం డిమాండ్లతొ కూడిన వినతి పత్రాన్ని స్ధానిక తహశీల్దారు సోమ్లానాయక్ కు అందజేసారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి షేక్ రియాజ్ ,ప్రెస్ క్లబ్ సలహదారులు సయ్యద్ షాబీర్ హుసేన్ ,సహాయకార్యదర్శి షేక్ షరీఫ్ ,మీడియా ఇన్చార్జీ ఉప్పలపాటిరమేష్ ,కార్యవర్గసభ్యులు నాసర్ ,చంద్రాకర్ ,తదితరులుపాల్గోన్నారు.

# కస్తూర్బా పాఠశాలకు ఇన్వెర్టర్ బహుకరించిన బైరెడ్డి, బోయాళ్ళ





**పెన్ పవర్ పామూరు జూలై 18**

పట్టణంలోని కస్తూర్బా బాలికల పాఠశాల నందు గురువారం సీనియర్ టిడిపి రాజకీయ నాయకులు బైరెడ్డి జయరాంరెడ్డి , ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి సి,ఎస్ , పురం మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బోయాళ్ళ నారాయణరెడ్డి వారి సొంత నిధులతో 40,000 విలువగల ఇన్వెర్టర్ ప్రధానో ఉపాధ్యాయురాలు కటకం సజన కు అందజేశారు. ఈ సందర్భంగా కటకం సజన మాట్లాడుతూ దాతల సహకారం అభినందనీయమని ఆమె అన్నారు . ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ రాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేద పిల్లల చదువు కోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కష్టపడి చదివి మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి చదువుకున్న పాఠశాలకు, పుట్టిన ఊరుకు, కనిపించిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది బైరెడ్డి జయరాం రెడ్డి కు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముగళ్ళరు సుబ్రహ్మణ్యం, వర్గంపల్లి సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా శ్రీరామ శరణ్ మహారాజ్ గురుదేవులకు చెమిడిదపాడులో అభిషేక పూజలు

**గుడ్లూరు, పెన్ పవర్, జులై 18**



కోటి హనుమాన్ చాలీసా పారాయణ యజ్ఞంలో బాగంగా 21వ తేదీన గురు పౌర్ణమి సందర్భంగా నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చెమిడిదపాడు బస్టాండు వద్ద నిర్మాణం లో ఉన్న శ్రీ రామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీ పంచముఖ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణం ప్రాంగణంలో శ్రీ రామ శరణ్ మహారాజ్ గురుదేవులకు పంచామృత అభిషేకం పూజలు, గురువు నడయాడిన పాదుకలకు పూజా కార్యక్రమాలు ఆదివారం ఉదయం 8 గంటలకు జరుగును. ఈ కార్యక్రమం హనుమాన్ దీక్షా గురుస్వామి హనుమత్ ప్రసాద్ ఆద్వర్యంలో జరుగును. హనుమాన్ దీక్షా గురు స్వాములు అందరూ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి. ఆదివారం సాయంత్రం టంగుటూరులో గురుసమానులు శ్రీ బేతనబొట్ల బ్రహ్మయ్య శాస్త్రి గురువుకి గురు పూజోత్సవం జరుగును. అనంతరం గురువు గారి ఇంటి వద్ద ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణము జరుగును. ఈ కార్యక్రమంలో భక్తులు అందరూ పాల్గొనాలని ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు విజ్ఞప్తి చేశారు.

# కుష్టు (లెప్రసీ) వ్యాధి గుర్తింపుకు ఇంటింటి సర్వే

**ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్న ఆశా కార్యకర్తలు -కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారు సమాచారాన్ని ఆశా కార్యకర్తలకు తెలియజేయాలి**

**ఈనెల 18 నుంచి వచ్చే నెల రెండో తేదీ వరకు సర్వే నిర్వహణ -కొమరోలు ప్రభుత్వ వైద్యాధికారి చల్లగాలి చైతన్య దీపక్**



**కొమరోలు పెన్ పవర్ జూలై 18**

కుష్టు వ్యాధి(లెప్రసీ) లక్షణాలు ఉన్న వారిని గుర్తించేందుకు ఆశా కార్యకర్తలు సర్వే నిర్వహిస్తున్నారని కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చల్లగాలి చైతన్య దీపక్ తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న



వారిని గుర్తించి వారికి వ్యాధి నివారణకు అవసరమైన మందులు అందించేందుకు వీలుగా ఆశా కార్యకర్తలు ఈనెల 18వ తేదీ నుంచి ఇంటింటి సర్వే ప్రారంభించారని ఆయన చెప్పారు. సదరు సర్వే ఆగస్టు రెండో తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. అందువల్ల కుష్టు వ్యాధి లక్షణాలు స్పర్శ లేని మచ్చలు, బుడిపెలు తదితర లక్షణాలు ఉన్నవారు ఆశా కార్యకర్తలకు తెలియజేసి వారికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి వ్యాధి నివారణకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసి కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

# దాతల సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్ పంపిణీ



**పెన్ పవర్ పామూరు జూలై 18**

పామూరు మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గురువారం దాతల సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, చదువుకున్న గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంచి విద్యను అభ్యసించి ఉన్నత చదువులకు అధిరోహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కీ.శే గడ్డం తిరుపతయ్య కుటుంబ సభ్యులు, గడ్డం లక్ష్మీనారాయణ పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, యారవ శ్రీనివాసులు, గ్రామ టిడిపి అధ్యక్షులు మాధవరావు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# 19 తేదీన కొమరోలు ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు గోపానిపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం**

**ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత**

**విద్యుత్ లైన్లకు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలు నరికి వేతకు చర్యలు**

**వినియోగదారులు సహకరించాలని కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు విజ్ఞప్తి**

**కొమరోలు పెన్ పవర్ జూలై 18**

కొమరోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కొమరోలు, గోపానిపల్లె గ్రామాలకు ఈ నెల 19వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు రెండు గంటలపాటు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు .విద్యుత్ సరఫరా చేసే లైన్లకు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందువల్ల విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తుందని ఆయన



చెప్పారు. ఎత్తుగా పెరిగిన చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలను తాకుతున్నందువల్ల కొద్దిపాటి గాలివీచినా, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నదని, దీనితో విద్యుత్ వినియోగదారులకు అసౌకర్యం కలుగుతుందని ఆయన వివరించారు. అందువల్ల ఎత్తుగా పెరిగిన చెట్ల కొమ్మలను, కొబ్బరి చెట్ల మట్టలను నరికివేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అందువలన వినియో గదారులు విద్యుత్ సరఫరా అంతరాయానికి ప్రత్యమ్న ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జనసేన 4వ విడత క్రియాశీల సభ్యత్వ నమోదు

# సద్వినియోగం చేసుకోండి

**మండల అధ్యక్షుడు గుత్తి మహిత్**



**పెన్ పవర్ పామూరు జూలై 18**

జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పట్టణంలోనీ స్థానిక మదనవేణుగోపాల స్వామి గుడి వద్ద జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గుత్తి మహిత్ మొదటి సభ్యత్వం వల్లంశెట్టి సుధాకర్ కుమార్తె, వల్లంశెట్టి సుమ నమోదు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా గుత్తి మహిత్ మాట్లాడుతూ జనసేన నాలుగో విడత ఈనెల 18 నుండి 28 వరకు క్రియాశీల సభ్యత నమోదు జరుగుతుంది కావున అభిమానులు, జనసైనికులు సద్దిన ఏం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు వెంగల శెట్టి బాబురావు, గుత్తి మహి రాయల్, వల్లం శెట్టి సుధాకర్, యాన్. నరసింహారావు, నెట్టూరి ఏసు రత్నం, దిండు రమేష్ , పి. విష్ణు, పత్తి. రమణయ్య, కోటి, వాసు, జనసేన క్రియ వాలంటీర్లు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులు కంట సాగు హక్కు పత్రంపై అవగాహన

# భూ యజమానులుతో పాటు పథకాలకి అర్హులు

**వ్యవసాయ శాఖ అధికారి షేక్. మహమ్మద్**



**పెన్ పవర్, కంభం జూలై 18**

కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రం సి సి ఆర్ సి పై గురువారం గ్రామ సభ నిర్వహించి పలు సలహాలు సూచనలు తెలియజేయడం జరిగింది . అర్ధవీడు మండలం పెద్ద కందుకూరు మొహిద్దిన్ పురం గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారి షేక్ మొహమ్మద్ రైతులకు అవగాహన కల్పిస్తూ ఆయా గ్రామాలలో పర్యటించారు. భూ యజమానులకు ఏ విధంగా ప్రభుత్వం నుంచి పథకాలు అమలు అవుతున్నాయో అదే విధంగా కౌలు రైతులకు అన్ని పథకాలు పొందే విధంగా పంట సాగు హక్కు పత్రాలు ఇస్తున్నామని తెలియజేశారు. ఈ పంట హక్కు పత్రము కాలపరిమితి 11 నెలలు మాత్రమేనని. దీనివలన భూ యజమానులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పంట మీద మాత్రమే హక్కు ఉండే విధంగా రూపొందించడం జరిగిందన్నారు, భూమి మీద ఎటువంటి హక్కు ఉండదనిభూ యజమానులు కౌలు కి ఇవ్వడం లో ఎటువంటి అనుమానలు చెందవలసిన అవసరం లేదన్నారు. కౌలు కార్డులు తీసుకున్న రైతులు భూ యజమానులు తో పాటు ప్రభుత్వం ద్వారా వచ్చు అన్ని రకాల పథకాలకి అర్హులని. ముఖ్యంగా పంట నమోదు పంటల భీమా పంట నష్ట పరిహారం, కౌలు రుణాలు ధాన్యం అమ్మకాలు విత్తనాలు కొనుగోలు మొదలైనవి అన్ని పొందవచ్చునన్నారు.కౌలు కి పొలాలు చేసుకొనే రైతులు భూ యజమాని ఆధార్ కార్డు పట్టాదారు పాసుబుక్, కౌలు అగ్రిమెంట్ కౌలు దారు ఆధార్ కార్డు, ఫోటో, ఫోన్ నెంబర్ తీసుకొనిగ్రామ రెవిన్యూ అధికారి లేదా గ్రామ వ్యవసాయ సిబ్బందిని కలిసి కౌలు కార్డు పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా కొందరు రైతులకు కౌలు కార్డులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శివగంగ ప్రసాద్ గ్రామ రెవెన్యూ అధికారులు వెంకటేశ్వర్లు శ్రీనివాసులు వ్యవసాయ సహాయకులు రాజశేఖర్ రెడ్డి భారతి భాయ్ మరియు కౌలు రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కొండేపి పర్యటన

# బరితెగిస్తున్న ఇసుక మాఫియా

**సింగరాయకొండ/ జరుగుమల్లి పెన్ పవర్, జూలై 18**

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని చేపట్టిన చర్యలను బేఖాతర్ చేస్తూ కొండపి నియోజకవర్గం లో ఇసుకాసురులు బరి తెగించి ఇసుక అక్రమ రవాణా చెలామణి చెస్తున్నారు అని చెప్పడం లో అతిశయోక్తి లేదు. ఓ పక్క కొండేపి జిల్లా కలెక్టర్ పర్యటన ఉన్నప్పటికీ లెక్కచేయని ఇసుక మాఫియా తన పని తాను చేసుకుపోతుంది. ప్రభుత్వ జరుగుమల్లి మండలం చతుకుపాడు లోని ఇసుక దంప్ నుండి ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు తీసుకు వెళ్ళాలి. ఇసుక డంప్ ఒకటే కావడం తో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఆసరా గా చేసుకుని జరుగుమల్లి కేంద్రంగా చేసుకుని పాలేరు నదీ పరీవాహక ప్రాంతం నుండి అక్రమంగా బరి తెగించి ట్రాక్టర్ ల ద్వారా ఇసుక తరలింపు చేస్తున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా కొండపి నియోజకవర్గం జాల పాలెం ప్రాంతం లో పర్యటిస్తున్న జరుగుమల్లి మండలం లో ఇసుక అక్రమ రవాణా దారులు బరితెగించి తరలిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా గ్రామ రెవెన్యూ అధికారి లక్ష్మీ పట్టుకుని జరుగుమల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించి కేసు నమోదు చేశారు.



# సుబ్బారావు మృతి పార్టీకి తీరని లోటు

**ఎమ్మెల్యే ఇంటూరి, మాజీ ఎమ్మెల్యే శివరాం**





**కందుకూరు పెన్ పవర్, జూలై 18**

టిడిపి సీనియర్ నాయకులు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు సుబ్బారావు మృతి పార్టీకి తీరని లోటని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం లు అన్నారు. నాదెళ్ళ వెంకట సుబ్బారావు దశదినకర్మ, కందుకూరు మండలం కోవూరులో గురువారం జరుగుతున్న సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం హాజరై సుబ్బారావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, పార్టీ నేతలతో కలిసి కొద్దిసేపు మౌనం పాటించారు. సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. నాదెళ్ల వెంకట సుబ్బారావు తెలుగుదేశం పార్టీ కోసం నిబద్ధతతో సేవ చేశారని గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అనేక పదవులు చేపట్టి ప్రజల తరఫున పోరాడారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కొనియాడారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, దివి సౌభాగ్యమ్మ , కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు హాజరై సుబ్బారావుకు ఘన నివాళులు అర్పించారు.

## బాపట్ల ఎం.డి.ఓ కార్యాలయంలో బాపట్ల మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 18**

ఈ కార్యక్రమంలో నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకు పరిమితం అవ్వాలని నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. మండలంలోని అన్ని స్థాయిల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజాసంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రజల అభివృద్ధికి దోహతపడాలన్నారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు పలు అంశాలపై మాట్లాడారు వివిధ శాఖల అధికారులతో మండలంలో జరగాల్సిన అభివృద్ధి పనులపై నరేంద్ర వర్మ గారు సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో త్రాగు, సాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం పై మరింత దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని లేకుంటే తమ గమ్యస్థానాలకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ గారు, ఎం.డి.ఓ. విజయ్ శేఖర్ గారు ,వివిధ శాఖల అధికారులు,పంచాయితీ సర్పంచులు ఎంపీటీసీలు,ఎం.ఈ ఓ.లు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళుతున్న నగర పంచాయతీ కమీషనర్ శ్రీనివాసరావుకు ఆత్మీయ వీడ్కోలు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 18**

గిద్దలూరు నగర పంచాయతీ కమీషనర్ గా విధులు నిర్వహించి, కుప్పం మున్సిపాలిటీ కమిషనర్ గా బదిలీ అయిన వి. శ్రీనివాస రావు కు ఆత్మీయ బదిలీ సన్మాన వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా గురువారం నిర్వహించారు ఈకార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని బదిలీ పై వెళుతున్న శ్రీనివాసరావు దుశ్శాలువ పూల మలతో ఘనంగా సన్మానించారు అనంతరం కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ గా బదిలీ పై వచ్చిన శ్రీనివాసరావు అతికొద్దికాలం లోనే గిద్దలూరు ప్రజల మనసు దోచుకున్నరని ' ఏ సమస్య వచ్చినా తన దృష్టికి పోతే క్షణాల్లో పరిస్కారానికి నోచుకునేదని పేర్కొన్నారు అట్లే ఎన్నికల నిర్వహణ లో అంకితభావంతో పనిచేసి జిల్లా అధికారులతో ప్రశంసలు అందుకున్నారన్నారు అంకిత భావంతో పనిచేసే అధికారి మనల్ని వదలి మరోచోటికి వెళు తున్నారంటే ఒక్కింత భాద ఉన్నప్పటికీ బదిలీలు తప్పవన్నారు శ్రీనివాసరావు మరికొద్ది కాలం ఇక్కడే పని చేసిఉంటే నగరపంచాయతీ మరింత అభివృద్ధి చెందిఉండేదన్నారు అంకితభావంతో పనిచేసే అధికారుల ను ప్రజలు తమ హృదయాల్లో నిలిచిపోతారన్నారు కార్యక్రమంలో పలువురు అధికారులు పుర ప్రజలు పాల్గొని శ్రీనివాసరావు ఈ కొద్దికాలంలో అందించిన సేవలను కొనియాడారు. చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య కౌన్సిలర్లు సి ఐ సోమయ్య వీఆర్వో ల సంఘం జిల్లా అధ్యక్షులు వై పి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వరికూటి



**చుండూరు,(భట్టిప్రోలు)పెన్ పవర్ జూలై 18:**

చుండూరు మండలం పరిధిలోని చిన గాదెలవర్రు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు గాదెలవర్తి దాస్ కుమారుడు సతీష్ వివాహా వేడుక సందర్భంగా గురువారం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోకబాబు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ వివాహ వేడుకలో అశోకబాబు పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అశోక్ బాబు తో వేమూరు నియోజవర్గ పరిధిలోని వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం





**కందుకూరు పెన్ పవర్, జూలై 18**

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల బోధనను మరింత మెరుగుపరచడానికి ఉపాధ్యాయులకు సహకారం అందించే ' టీచ్ టూల్ ' శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు కందుకూరు డిప్యూటీ డిఇఓ ఎంవివి ప్రసాదరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తొమ్మిది రోజులు పాటు జరిగే టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యాబోధన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'టీచ్ టూల్ ట్రైనింగ్' ప్రోగ్రాం ఈ నెల 18 నుంచి నుంచి 27వరకు నిర్వహిస్తుందన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు ప్రతి నిమిషం విద్యార్థుల విద్యాభివృద్ధికే వినియోగించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ (సాల్ట్) ను ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టులో భాగంగా ఈ టీచ్ టూల్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణలో మెరుగైన విద్యాబోధన సాగించడంలో ఉపాధ్యాయులకు అవసరమైన మెళకువలను అలవర్చడంతోపాటు, బోధన సామర్థ్యాన్ని మరింత పెంపొందించడం ఇందులోని ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి, శ్రీనివాసరావు మాస్టర్ ట్రైనీలు అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్పోర్ట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

## మోటారు వాహనాల తనిఖీ అధికారి రఫీ




**కందుకూరు పెన్ పవర్, జూలై 18**

నెల్లూరు జిల్లా ఉప రవాణా కమిషనర్ బి చందర్ ఉత్తర్వుల మేరకు కందుకూరు మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ పరిధిలో గల కందుకూరు, గుడ్లూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం, ఉలవపాడు ఐదు మండలములలో టాక్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని మోటారు వాహనాల తనిఖీ అధికారి మహమ్మద్ రఫీ కోరారు. గూడ్స్ వాహనములు 562, ట్రాక్టర్ మరియు ట్రైలర్ పబ్లిక్ వాహనములు 602 , మాక్సి క్యాబ్ లు 56 టాక్స్ బకాయిలు ఉన్నాయని కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి యం డి రఫీ తెలియచేశారు. కావునా ట్రాన్స్పోర్ట్ వాహనదారుల ప్రతి ఒక్కరు టాక్స్ బకాయిలను కట్టవలసిందిగా తెలియచేయడమైనది. లేనిచో అట్టి వాహనాములకు తనిఖీలు నిర్వహించి సీజ్ చేయటం జరుగునని తెలిపారు. కావునా ట్రాన్స్పోర్ట్ వాహనములు గల వాహనదారులు తప్పనిసరిగా టాక్స్, ఫిట్నెస్, పర్మిట్ ఇన్సూరెన్సు, పొల్యూషన్ డ్రైవింగ్ లైసెన్స్ సరిఅయిన ధ్రువపత్రాలను చెల్లుబాటులో ఉండవలేనని తెలియజేశారు.

# మోడీ పాలనలో దేశం అగ్రగామి




**కందుకూరు పెన్ పవర్, జూలై 18**

ఇటీవల జరిగిన లోక్ సభ, శాసనసభ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు ఓటర్లు కు నెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సీపారెడ్డి వంశీధర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు. దేశంలో 3వ సారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారం లోకి రావడం ప్రధానిగా నరేంద్ర మోడీ పాలన లో దేశం అగ్రగామి నిలవడం సంతోష దాయకం అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి యస్వంత్ సింగ్ నియోజకవర్గకన్వీనర్ గట్టమనేని హరిబాబు, కో -కన్వినర్ జొన్నాదుల సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, ఉన్నం భాస్కరరావు, వివిధ మండలాల అధ్యక్షులు మన్నేపల్లి వర ప్రసాదరావు, ఇన్నమూరి సుధాకర్, కూచిపూడి దేవిడ్, కరుణ, చల్లా వెంకట రాజా, ఎస్సి, ఎస్టీ మోర్చా నాయకులు మోజెస్, వైకుంఠం, సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య, ఉపాధ్యక్షులు మాల్యాద్రి నాయుడు, బొర్రా కోటేశ్వరరావు, తానికొండ కోటయ్య, కార్యదర్శి గొడ్డటి బాలరాఘవులు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మాటూరి రమేష్ నాయుడు, మైనార్టీ మోర్చా నాయకులు సయ్యద్ ఆరిఫ్ ఉద్దీన్, షేక్ సుల్తాన్ బాషా, పాలూరు మాలకొండారెడ్డి, మట్లే ఏడుకొండలు, అశోక్, హరిబాబు, వీర బాబు, జగదీష్, నవులూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమంచి ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం

- జన సంద్రోహంలో సభ్యత నమోదు
- రెండువేల మందికి పైగా అన్నదాన కార్యక్రమం
- 500 మందికి పైగా సభ్యత్వ నమోదు
- ఆమంచి తోనే జనసేన బలోపేతం

**వేటపాలెం, పెన్ పవర్, జులై 18 :**

చీరాల నియోజకవర్గంలో జనసేన సభ్యత్వ నాలుగవ విడత నమోదు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు. గురువారం వేటపాలెం లోని 216 జాతీయ రహదారి లోని గాయత్రి రెస్టారెంట్ ఎదురుగా జనసేన నాలుగవ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన సెంట్రల్ ఆంధ్ర ప్రోగ్రాం కన్వీనర్ ఆల అనిల్ కుమార్ ముఖ్య అతిథిలుగా విచ్చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని జన సేన కార్యకర్తలు అందరూ సభ్యత్వ నమోదు చేసుకోవడం వలన వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా చేకూరుతుందని తెలియజేసినారు. అలానే జన సైనికుని భద్రత జనసేన పార్టీ బాధ్యతగా భావించి జనసేన కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల బీమా భద్రతను జనసేన పార్టీ కల్పించింది అని ఈ అవకాశాన్ని ప్రతి జనసైనికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు మాట్లాడుతూ దేశంలోనే ఏ రాజకీయ పార్టీ చేయలేని పనిని ఒక్క జనసేన పార్టీ ప్రతి జనసైనికునికి ఐదు లక్షల ప్రమాధ భీమా చేయడం ప్రతి ఒక్కరూ హర్షించదగిన విషయమని రాష్ట్రంలోనే చీరాల నియోజకవర్గం సభ్యత్వ నమోదు






లో మొదటి స్థానంలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అలానే నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు ఎలాంటి అన్యాయం జరగకుండా ముందు ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేసినారు. కార్యక్రమంలో దాదాపు 500 వరకు సభ్యత్వ నమోదు చేయడంతో పాటు రెండువేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసరావు, వేటపాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్ , కటారి పాలెం జనసేన నాయకులు లక్ష్మయ్య తాతయ్య వాకా వారి పాలెం కృష్ణ వీర మహిళలు పద్మిని భారతి మరియు జన సైనికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడుఆధార్ కార్డు కోసం పెదపవనిలో స్పెషల్ డ్రైవ్



**లింగసముద్రం పెన్ పవర్, జూలై 18**

లింగసముద్రం మండలంలోని పెదపవని గ్రామం (ఎస్టి కాలనీ)లో నేడు శుక్రవారం ఆధార్ నమోదు కేంద్రం నిర్వహించబడుతుంది. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఉదయం 10 గంటలకు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. కందుకూరు సబ్ కలెక్టర్ జి.విద్యాధరి పాల్గొంటారు. ఆధార్ కార్డులు లేని వారు (నియోజకవర్గంలో ఎక్కడి వారైనా) ఈ కేంద్రానికి వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. ఆధార్ తీయించుకునేవారు తప్పనిసరిగా డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ తెచ్చుకోవాలి. లేనిపక్షంలో స్కూల్ లో చేరిన సర్టిఫికేట్ అయినా తెచ్చుకోవాలి.నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పర్రె వెంకటకృష్ణ వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేత



**కందుకూరు పెన్ పవర్, జూలై 18**

పట్టణంలోని శ్రీ రామ్ నగర్ 14 వార్డు చెందిన పర్రే వెంకటకృష్ణ కూలి పనుల నిమిత్తం హైదరాబాద్ కు వెళ్లడం జరిగింది. గత నెల రోజుల కిందట ఉదయాన్నే పనికి పోవుచున్న సందర్భంలో ఎదురుగా బైక్ రావడంతో బైక్ను తప్పించే సందర్భంలో కిందపడి తలకు బలమైన గాయమై గత నెల రోజుల నుంచి హైదరాబాదులో చికిత్స పొందుతున్న పర్రె వెంకటకృష్ణకు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఎస్ జె ఎన్ సి కన్స్ట్రక్షన్ డైరెక్టర్ తలతోటి మస్తాన్ 20,000 ఎస్ఆర్ చికెన్ సెంటర్ అధినేత సురేష్ రెడ్డి 20,000, సూర్య బార్ అండ్ రెస్టారెంట్ అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు 20,000, అంబటి కొండలరావు 20,000, విజ్ఞాన్ విహార్ స్కూల్ కరస్పాండెంట్ హరిబాబు 5,000, బండ్లమూడి మహేంద్ర 5,000,, మెండం అనిల్ 5000, కోటపాడు శ్రీను ,ఇంకా కొంతమంది వ్యక్తులు వెంకటకృష్ణ చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వీరికి వెంకటకృష్ణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమ ఇసుక రవాణా నిలుపుదల చేయాలని సబ్ కలెక్టర్కు వినతి



**గుడ్లూరు పెన్ పవర్, జూలై 18**

గుడ్లూరు మండలంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కందుకూరు సబ్ కలెక్టర్ విద్యా ధరికి గురువారం వినతిపత్రం సమర్పించారు. దప్పులంపాడు, రాళ్ళపాడు మధ్య మన్నేరు నది ఉందని, ఆ నదిలో 1/2 కిలోమీటరు వెడల్పు, 1 కిలో మీటరు పొడవు, 10 అడుగుల లోతు ఇసుక దిబ్బ కలదు. ఆ నది రెండు ప్రక్కల సుమారు 1 కిలోమీటరుకు రహదారి నిర్మాణం చేశారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. రెండు గ్రామస్తుల వారము కలిసి ప్రస్తుతం ఆపియున్నాము.మా యందు దయవుంచి ఆ ఇసుకను తరలించకుండా ఆపవలసినదిగా దప్పులంపాడు గ్రామానికి చెందిన వలేటి వెంకటేశ్వర్లు, వెంకటరమణయ్య, జనార్ధన్, తదితరులు కోరారు.

## శ్రీ సాయినాథ- దత్తాత్రేయ స్వామి వార్ల గురు పౌర్ణమి వేడుకలు

**-20న గ్రామంలో భిక్షాటన.**




**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 18:**

మండల కేంద్రమైన పట్టిప్రోలు లోని శ్రీ సాయిబాబా ఆలయంలో ఈనెల 20,21 శ్రీ సాయినాథ దత్తాత్రేయ స్వామి వార్ల గురు పౌర్ణమి వేడుకలు జరుగుతాయని శ్రీ సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20వ తేదీ భట్టిప్రోలు అద్దేపల్లి గ్రామాలలో శ్రీ సాయినామ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ భిక్షాటన కార్యక్రమం జరుగుతుందన్నారు. 21వ తేదీ తెల్లవారుజామున 5 గంటలకు స్వామివారికి సుప్రభాతం,కాగడా హారతి,గం 7 లకు స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం,అష్టోత్తర పూజలు నిర్వహించబడతాయన్నారు. ఈ పూజలో ముద్దుల కిరణ్ తేజ-రామలక్ష్మి కల్కి దంపతులతో పాటు కామేపల్లి బాలాజీ సత్యకుమార్లు పాల్గొంటారని తెలిపారు.గం 12 లకు మధ్యాహ్న హారతి,అనంతరం నారాయణ సేవ(అన్న ప్రసాద వినియోగము) జరుగుతుందని రమేష్ బాబు తెలిపారు.శని ఆదివారాలలో జరిగే గురు పౌర్ణమి వేడుకలలో అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole -523225, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, And Published at H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com